ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక



రాష్ట్రపతి భవన్‌లో హాళ్ల పేర్లు మార్పు

బ్రిటీష్ కాలం నాటి పదాలు తొలగించి కొత్త పేర్లు

2లో..

సంపుటి: 2 | సంచిక: 106 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 26 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

రూ. 2.91 లక్షల కోట్లతో బడ్జెట్

అసెంబ్లీ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి

మెట్రోకు, మహిళలకు, రైతులకు కేటాయింపులు
హైదరాబాద్ అభివృద్ధికి భారీగా నిధులు విడుదల
మెట్రో విస్తరణకు, ఔటర్ రింగ్ రోడ్డు కోసం నిధులు
ఆరోగ్యశ్రీ పరిధిలోకి కొత్తగా 163 వ్యాధులకు చికిత్స
యువతకోసం స్కిల్ వర్సిటీ

2

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను.. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి అసెంబ్లీలో బడ్జెట్‌ను పెట్టారు. రూ. 2.91 లక్షల కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. హైదరాబాద్ మెట్రోకు భారీగా నిధులు కేటాయించారు. మహిళల కోసం కొత్త పథకం ప్రకటించారు. రైతులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు.

అన్ని వర్గాలకు నిరాశే

రైతులను పాగిడినట్టే పాగిడి వెన్నుపోటు పొడిచారు

రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024-25పై బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు ..మిగతా 2లో

కేసీఆర్ భవిష్యత్‌లో మేము చేసేది చూస్తారు

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే.. అనంతరం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్దతో మాట్లాడుతూ.. బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రియాక్షన్‌పై భట్టి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ నిన్న ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఇంతే హడావుడిగా వెళ్లి కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడలేదు..? అని, కేంద్ర ప్రభుత్వం చెబితే హడావుడిగా వచ్చారన్నారు. వారు చెబితేనే వెళ్లి హడావుడిగా మా మీద మాట్లాడారని, వారు మాకేంటి సమయం ఇచ్చేది..? అని ఆయన అన్నారు. ప్రజలే వారికి విశ్రాంతి తీసుకోమని సమయం ఇచ్చారని, పక్క రాష్ట్రానికి నిధులు ఇస్తున్నారని, ఈ రాష్ట్రానికి మేలు చేయడానికి తెచ్చిందే రాష్ట్ర విభజన చట్టం అని కేసీఆర్‌పై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. ఇందిరమ్మ ..మిగతా 2లో

ఆత్మస్తుతి.. పరనిందలా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): ఆత్మ స్తుతి పర నిందలా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆరు గ్యారంటీలు నీరు గారిపోయాయని, అంకెల గారడీల రాష్ట్ర బడ్జెట్ అని ఆయన వ్యాఖ్యానించారు. ఓట్ల ముందు గ్యారంటీలా గారడి అని, రాష్ట్రాన్ని తిరోగమన దిశలో బడ్జెట్ ఉందన్నారు హరీష్ రావు. ఇచ్చిన హామీల ప్రస్తావన ఏ ఒక్కటి లేదని, అప్పులు తెస్తామని మళ్ళీ చెప్తుందన్నారు హరీష్ రావు. కాంగ్రెస్ తన మేనిఫెస్టో మర్చిపోయిందని, 2,500 మహిళలకు ఇస్తామని చెప్పిందన్నారు హరీష్ రావు. కోటి మంది అక్క చెల్లెళ్ళు ఎదురు చూస్తున్నారని, 8నెలలుగా మహాలక్ష్మి కాస్త మహా నిరాశ గా మారిందన్నారు. ఆసరా పెన్షన్ పై యెన్నో చెప్పారు రేవంత్ రెడ్డి అని, 4వేల పెన్షన్ లు ఇప్పటిదాక ఇవ్వలేదన్నారు. ఊదర గొట్టి బడ్జెట్ లో పెట్టలేదని, పేదల ప్రభుత్వం అన్న కాంగ్రెస్ ఎందుకు ఇవ్వటం లేదన్నారు హరీష్ రావు. కొత్త రేషన్ కార్డు ..మిగతా 2లో

ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ సర్ప్ వినాశ్ 2.0

న్యూఢిల్లీ, జులై 25 (ప్రభాత ఉదయం): ఉగ్రవాదుల ఆగడాలను అరికట్టేందుకు భారత సైన్యం సిద్ధమైంది. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రకదలికలు పెరిగిన తరుణంలో ఇండియన్ ఆర్మీ ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టింది. ముఖ్యంగా 55 మంది ఉగ్రవాదులను హతమార్చడమే లక్ష్యంగా 'ఆపరేషన్ సర్ప్ వినాశ్ 2.0ను ప్రారంభించింది. గత 21 ఏళ్లలో భారత్ ఆర్మీ చేపట్టిన అతిపెద్ద ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఇదే. ప్రధాని కార్యాలయమే ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తుంది. ఇందులో భాగస్వాములైన అధికారులు నేరుగా జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌కు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. గత రెండేళ్లలో జమ్ము కశ్మీర్‌లో వివిధ చోట్ల జరిగిన ఉగ్రదాడుల్లో 48 మంది జవాన్లు అమరులయ్యారు. ఆయా ఉగ్రదాడులు, వాటి వెనక ఉన్న కీలక ఉగ్రవాదుల జాబితాను ఇండియన్ ఆర్మీ ఇప్పటికే సిద్ధం చేసింది. సైనికుల త్యాగాలు వృథా కాకూడదన్న ఉద్దేశంతోనే ఇండియన్ ఆర్మీ ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపడుతోంది. మరోవైపు ఉగ్రదాడులతో భయకంపితులవుతున్న సాధారణ ప్రజల్లో ధైర్యం నింపేందుకు ఆర్మీ ఇప్పటికే చర్యలు చేపట్టింది. కీలక.. ప్రాంతాల్లో 200 మంది స్నైపర్లు, 500 మంది పారాకమాండోలతో కలిసి 3000 మందితో అదనపు బలగాలను మోహరించింది. దేశంలోని ఇతర సెక్యూరిటీ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ ఇండియన్ ఆర్మీ ..మిగతా 2లో

అభూతకల్పన, అంకెల గారడి తప్ప బడ్జెట్‌లో ఏమి లేదు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): అభూతకల్పన, అంకెల గారడి, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏమి లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఏమీ కనిపించలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ తుంగలో తొక్కిందని, ప్రతి సంవత్సరం రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పంటపెట్టుబడి సాయం(రైతు బంధు/రైతు భరోసా)కు బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు కిషన్ రెడ్డి. బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్‌ల ప్రస్తావనే లేదు. పెన్షన్లు పెంచుతామని మోసం చేశారని, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో మాత్రం ఆ ఊసే ఎత్తలేదన్నారు. దళిత సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ.21,072 కోట్ల నుంచి.. రూ.7,638 కోట్లు తగ్గిపోయిందని, గిరిజన సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ. 4,365 కోట్ల నుంచి.. రూ. 3,969 కోట్లకు తగ్గిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..' మొత్తం ప్రపంచం ఏమైపోయినా పర్వాలేదు. కానీ ..మిగతా 2లో

టీచర్‌గా రాష్ట్రపతి

విద్యార్థులకు పాఠాలు చెప్పిన ముర్ము

న్యూఢిల్లీ, జులై 25 (ప్రభాత ఉదయం): దేశ ప్రథమ పౌరురాలిగా ద్రౌపదీ ముర్ము బాధ్యతలు చేపట్టి నేటికి సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆమె తనకెంతో ఇష్టమైన వృత్తి అయిన ఉపాధ్యాయురాలిగా మారారు. ప్రెసిడెంట్ ఎస్టేట్‌లోని డా.రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయ ..మిగతా 2లో

కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ.. కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని వ్యంగ్యస్త్రాలు సంధించారు. 6 గ్యారంటీలు + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని, గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం అంతే నిజమనే దానికి బడ్జెట్ నిదర్శనమిని ఆయన విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క గారు మీరు చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా..? అని ఆయన ప్రశ్నించారు. అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అప్పులున్న విషయం ముందు మీకు తెలిసి కూడా 6 గ్యారంటీలిచ్చిన మీరు వాటన్నింటికీ బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? 6 గ్యారంటీలుసహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బదనాం చేయాలనుకుంటున్నారా? అని బండి సంజయ్ అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుండి సమకూర్చుకుంటారో బడ్జెట్ లో లెక్కా పత్రం చూపకపోవడం విడ్డూరమని, సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? అని ఆయన వ్యాఖ్యానించారు.

రూ.2.91 లక్షల కోట్లతో బడ్జెట్

హైదరాబాద్, జులై 25 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తి పద్దును శాసనసభలో ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కువ ఫోకస్ చేసిన ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు కాగా.. ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా ఉంది. రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు. అలాగే పన్ను ఆదాయం రూ.1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్ తిరిగి ప్రారంభిస్తామని భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్ట్ 2 వరకూ కొనసాగనుండగా.. శుక్రవారం అసెంబ్లీకి సెలవు. ఈ నెల 27న (ఆదివారం) బడ్జెట్‌పై చర్చ సాగనుంది.

ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు

మహాలక్ష్మి – ఉచిత రవాణా పథకం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకూ 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేశారు. పర్యవసానంగా వారికి రూ.2,351 కోట్లు ఆదా అయ్యింది. ఈ పథకానికి అయ్యే ఖర్చు %=జ%కి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ఇప్పటివరకూ 39,57,637 కుటుంబాలకు లబ్ది చేకూరింది. ప్రభుత్వం ఈ పథకానికి రూ.200 కోట్లు వెచ్చించగా.. ఈ బడ్జెట్‌లో రూ.723 కోట్లు ప్రతిపాదించారు.

గృహజ్యోతి పథకాన్ని ఈ ఏడాది మార్చి 1 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం జులై 15 నాటికి, 45,81,676 ఇళ్లల్లో వెలుగులు నింపిందని.. ఈ పథకం కింద డిస్కంలకు ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.583.05 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున, మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. 'ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఆర్.సి.సి కప్పుతో వంట గది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయి. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తైన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తాం.' అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడ సహా వ్యవసాయం, నీటి పారుదల రంగం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి, విద్యుత్ రంగం, స్త్రీ శిశు సంక్షేమం, పశు సంవర్ధకం వంటి రంగాలపై సర్కారు ఎక్కువ ఫోకస్ చేసింది.

అన్ని వర్గాలకు నిరాశే

మొదటి పేజీ తరువాయి...

చల్లిందని ఫైరయ్యారు. బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాత సభ వాయిదా పడగా.. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని పొగిడినట్లే పొగిడి అన్నదాతను వెన్నుపోటు పొడిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పాలసీ తయారు చేయలేదని.. కొత్త పథకాల ఊసే లేదని చెప్పారు. ఇది అర్భక ప్రభుత్వమని ఉన్న పథకాలను కూడా తీసేసిందన్నారు. బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని.. ఇందులో చెప్పుకోవటానికి కొత్తగా ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ రైతు శుత్రు ప్రభుత్వంగా మారిందని ఫైరయ్యారు. రైతు బంధును ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. గొర్రెల పంపిణీ పథకంపై ఎలాంటి ప్రస్తావన లేదని.. దళితుల స్వాలంబన కోసం తీసుకొచ్చిన దళిత బంధు పథకానికి సైతం మంగళం పాడారన్నారు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇవ్వాలనుకున్నా.. వారి చర్యలు చూశాక ఇక రంగంలోకి దిగాల్సిందేనని నిర్ణయించుకున్నామన్నారు. 'ప్రభుత్వానికి ఏ ఒక్క పాలసీపై క్లారిటీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి వెన్నుపోటు పొడిచారు. ఆర్థిక మంత్రి వొత్తి వొత్తి పలకటం తప్ప కొత్తగా ఏమీ చెప్పలేదు. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు నిరాశే.. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వం. ఈ బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. దళిత వర్గాల కోసం ప్రవేశపెట్టిన దళితబందు ప్రస్తావనే లేదు. ఆర్థిక మంత్రిది చిల్లరమల్లర ప్రసంగంలా ఉంది. ఐటీ, పారిశ్రామిక శాఖ పాలసీ లేదు. మత్స్యకారులకు భరోసా లేదు. ఈ బడ్జెట్‌పై చీల్చి చెండాడుతాం.' అని కేసీఆర్ అన్నారు. కాగా రూ.2,91,159 లక్షల కోట్లతో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్‌ను చదవి వినిపించారు. మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు కాగా.. మూలధనం వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు.

రాష్ట్రపతి భవన్‌లో
హాళ్ల పేర్లు మార్పు

న్యూఢిల్లీ, జులై 25 (ప్రభాత ఉదయం): రాష్ట్రపతి భవనంలోని దర్బార్ హాల్, అశోక్ హాల్ పేర్లను మారుస్తూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఇకపై దర్బార్ హాల్ని గణతంత్ర మండప్గా, అశోక్ హాల్ని అశోక్ మండప్గా పిలవనున్నారు. దర్బార్ హాల్లో నేషనల్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు. అశోక్ హాల్ని పార్టీల సమయంలో విందు కోసం వినియోగిస్తారు. బ్రిటీష్ కాలం నాటి "దర్బార్" పదాన్ని తొలగిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకప్పుడు భారత్ని పరిపాలించిన వాళ్లు ఈ పేరు పెట్టుకున్నారని, ఇప్పుడు భారత్ గణతంత్ర దేశంగా మారిపోయిందని తేల్చి చెప్పింది. అందుకే దర్బార్ అనే పదాన్ని తొలగించి ఆ స్థానంలో గణతంత్ర అనే పదాన్ని చేర్చినట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక అశోక్ హాల్ని పేరుని అశోక్ మండప్గా మార్చింది కేంద్రం. అశోక్ అంటే ఎలాంటి బాధలూ లేకపోవడం అని అర్థం. పైగా అశోక చక్రవర్తిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. శాంతియుత జీవనం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచిన అశోక చక్రవర్తికి గౌరవంగా ఈ పేరు పెట్టున్నట్టు వెల్లడించింది కేంద్రం.

టీచర్‌గా రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి...

పాఠశాలకు వెళ్లి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తొలుత విద్యార్థుల పేర్లు అడిగిన రాష్ట్రపతి వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకున్నారు. ఈ తరం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, సాంకేతికంగా వీరికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ముర్ము అన్నారు. అనంతరం గ్లోబల్ వార్మింగ్‌పై వారికి బోధించారు. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరించారు. పర్యావరణ మార్పు ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి)' గురించి ప్రస్తావించారు. ప్రతీ విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్క నాటాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. %ఒడిశాకు చెందిన ద్రౌపదీ ముర్ము దేశ 15వ రాష్ట్రపతిగా 2022 జులై 25న ప్రమాణస్వీకారం చేశారు. దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించిన తొలి ఆదివాసీ వ్యక్తిగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ పదవిని చేపట్టిన అతి పిన్నవయస్కురాలు కూడా ద్రౌపది ముర్ము కావడం విశేషం. రాష్ట్రపతిగా ఆమె ప్రమాణస్వీకారం చేసే నాటికి ముర్ము వయసు 64 సంవత్సరాలు. కాగా, రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆమె ఝారండ్ గవర్నర్‌గా వ్యవహరించారు. అంతకుముందు ఆమె 1994–97 మధ్య రాయ్‌రంగ్‌పూర్‌లోని శ్రీఅరబిందో ఇంటిగ్రెల్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో గౌరవ అసిస్టెంట్ టీచర్‌గా వ్యవహరించారు.

అభూతకల్పన, అంకెల గారడి తప్ప
బడ్జెట్‌లో ఏమి లేదు

మొదటి పేజీ తరువాయి...

మైనారిటీల సంతుష్టీకరణ మాత్రమే మాకు కావాలనే కాంగ్రెస్ ఆలోచన మరోసారి ఈ బడ్జెట్లో మరోసారి బట్టబయలైంది. 2023–24లో రూ.2వేలుగా ఉన్న మైనార్టీ సంక్షేమ నిధులను.. ఈ బడ్జెట్ లో ఏకంగా రూ.3,003 కోట్లకు పెంచారు. అంటే ఒక్క ఏడాదిలోనే 30% ఈ కోటా బడ్జెట్ పెంచేశారు. మహిళలకు డ్వాక్రా రుణాలు అని ప్రస్తావించారు. అది ఇప్పటి వరకే ఉన్నది. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు అన్నారు దాని ఊసే లేదు. విద్యా నిధి పథకం కింద రూ.5 లక్షల సాయం అన్నారు.. దాని ప్రస్తావన లేదు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. గత పదేండ్లలో బడ్జెట్ లో సరిపోను నిధులు కేటాయించకపోవడంతో తెలంగాణలో విద్యా వ్యవస్థ మొత్తం విధ్వంసమైంది. దాన్ని బాగు చేయడానికి కనీసం 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాల్సి ఉండగా..7 శాతమే నిధులు కేటాయించింది. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో.. నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వం బడ్జెట్‌లో చూపించలేదు. గత సర్కారు చేసినట్టే.. ప్రభుత్వ భూములన్నీ అమ్మాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు. గత సర్కారు విచ్చలవిడిగా చేసిన అప్పులు కట్టేందుకు, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు మరిన్ని అప్పులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలపై ఇప్పటికే ఉన్న రుణభారాన్ని తగ్గించడం లేదు. పెంచుతున్నారు. గత ప్రభుతం తెచ్చిన దానికంటే 17 వేల కోట్లు ఎక్కువ అప్పు తెచ్చుకుంటామని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే అని నిరూపితమైంది.' అని కిషన్ రెడ్డి అన్నారు.

ఆత్మస్తుతి.. పరనిందలా
రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...

ఎప్పటి నుండి ఇస్తారో చెప్పలేదు. జ్యాబ్ క్యాలెండర్ ప్రస్థావన లేదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని మేం నిర్లక్ష్యం చేశామన్నారు. కానీ హైదరాబాద్ అభివృద్ధిని బీఆర్ఎస్ కొనసాగించిందని చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ డెవలప్మెంట్‌ను సూపర్ స్టార్ రజనీ కాంత్ పొగిడారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి రజనీకి కనిపించింది కానీ కాంగ్రెస్ గజనీలకు కనిపించలేదు అని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన కారణంగానే తెలంగాణ తలసరి ఆదాయం పెరిగిందన్నారు.

కేసీఆర్ భవిష్యత్‌లో
మేము చేసేది చూస్తారు

మొదటి పేజీ తరువాయి...

రాజ్యంలో మహిళలు అంతా మహారాణులుగా చూస్తామని ఆయన అన్నారు. అంతేకాకుండా.. 'దళిత బంధుకు గత సర్కార్ 7 వేల కోట్లు పెట్టీ ఒక్క పైసా విడుదల చేయలేదు. ఆయన ఇప్పుడు దళిత బందు ప్రస్తావన లేదు అంటున్నాడు. కేసీఆర్ భవిష్యత్ లో మేము చేసేది చూస్తారు. గతంలో లాగ పాలన గాలికి వదిలేయలేదు. రెవెన్యూ వచ్చే శాఖల తో ప్రతి శుక్రవారం సమీక్ష చేస్తున్నాం. రుణమాఫీ కి డబ్బులు ఎక్కడివి అన్నారు%ొ% కానీ మేము చేసి చూపిస్తున్నాం. నూతన విధానం చెప్పేదే పాలసీ. విద్య..మహిళలకు రుణాలు ఇస్తాం అనేది మా పాలసీ. ఏం చిల్చుతాడు.. ఏం చెండాడుతాడు. వ్యవసాయానికి 72 వేల కోట్లు పెడితే%ొ% ఇంకా గాలి మాటలు మాట్లాడితే ఎట్లా. అడ్డగోలుగా గాలి మాటలు మాట్లాడితే ఎట్లా..? మీరు 26 వేల కోట్లు పెడితే..మేము 72 వేల కోట్లు వ్యవసాయం కి పెట్టినాం. మేము రైతుల వైపు గట్టిగా నిలబడాలి అనుకున్నాం కాబట్టి బడ్జెట్ కూడా గట్టిగా ఒత్తి ఒత్తి చదివాము. పదేళ్లు మహిళలకు రుణాలు ఇవ్వలేని కేసీఆర్.. ఇప్పుడు మేము ఇస్తాం అంటే గాలి మాటలు మాట్లాడుతున్నారు.' అని భట్టి విక్రమార్క మండిపడ్డారు.

ఉగ్రవాదుల ఏరివేతకు
ఆపరేషన్ సర్ప్ వినాశ్ 2.0

మొదటి పేజీ తరువాయి...

ఈ ఆపరేషన్ చేపట్టనుంది. అంతేకాకుండా స్థానికులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తోంది. 1995–2003 మధ్య కాలంలో జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనలో కీలక పాత్ర పోషించిన విలేజ్ డిఫెన్స్ గార్డ్స్ సాయాన్ని కూడా ఆర్మీ కోరింది. స్థానిక పరిస్థితులు, ఎదురయ్యే సవాళ్ల గురించి వీరికి పూర్తి అవగాహన ఉంటుంది. కీలక ఉగ్రవాదులను హతమార్చడంతోపాటు, ఆహారం, ఆయుధాలు, ఆశ్రయం కల్పిస్తూ క్షేత్ర స్థాయిలో వారికి సహకరించే నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమని మిలటరీ అధికార ప్రతినిధి ఒకరు మీడియాకు తెలిపారు. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్ జమ్ములోని డోడా, కరువా, ఉధంపుర్, రాజౌరీ, పూంచ్, రియాసీల్లో కొనసాగుతోందని చెప్పారు. హిట్ లిస్టులో ఉన్న 55 మంది ఉగ్రవాదులు ఈ ప్రాంతాల్లోనే తలదాచుకున్నట్లు సమాచారముందన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని, జమ్మును ఉగ్రవాద కేంద్రంగా మార్చాలనుకుంటున్న పాక్ ప్రణాళికలను భగ్నం చేయాలని భారత సైన్యం కృతనిశ్చయంతో ఉందన్నారు.

ఇండియా గేటు వద్ద సందర్శకులు .. ఇండియా గేటు

హైదరాబాద్‌లో వర్షాలు కురిసి చలిపెడుతుంటే..

ఢిల్లీలో ఉదయం వర్షాలు.... మధ్యాహ్నం ఎండలు చెమటలతో కూడిన ఉబ్బరం
వాతావరణ మార్పులు - కాలుష్యం నేపథ్యంలో వర్షాకాలం లోను ఈ దుస్థితి
ఎండలకు తట్టుకోలేక పోతున్న సందర్శకులు

న్యూఢిల్లీ ప్రతినిధి, జూలై25(ప్రభాత ఉదయం) : హైదరాబాద్ లో వర్షాలు పడి వాతావరణం చల్లబడింది. అయితే వర్షాకాలంలో ఢిల్లీలో మాత్రం ఉదయం వేళల్లో వర్షాలు పడుతూ.... మధ్యాహ్నానికి ఎండలు తీవ్రతరమై, ఉబ్బరం... చెమటలతో కూడిన పరిస్థితి నెలకొంది . దీంతో ఢిల్లీలో పర్యాటక స్థలాలను చూడడానికి వచ్చిన సందర్శకులు ఎండలు, చెమటలతో విలవిల లాడిపోతున్నారు. ఈ దుస్థితికి వాతావరణ మార్పులు ఒక కారణమైతే.... ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందనడానికి ఈ పరిస్థితులు ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల్లో
ప్రవేశాలకు ఈనెల 31న కౌన్సిలింగ్

ములుగు,జులై 25(ప్రభాత ఉదయం): శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉద్యాన పాలిటెక్నిక్ డిప్లమా అడ్మిషన్లను,వర్సిటీ,అనుబంధ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లకు జూలై 31 వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు వర్సిటీ రిజిస్టర్ ఒక ప్రకరణలో తెలిపారు.ఇప్పటికే అప్లై చేసిన విద్యార్థులు పదవ తరగతి మెమో,కుల ధ్రువీకరణ,ఆదాయం ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం హెడ్ క్వార్టర్స్ లో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయవలసిందిగా వర్సిటీ అధికారులు ప్రకటించింది.

వాక్ ఇన్ అడ్మిషన్స్..

అలాగే ఇప్పటివరకు ఉద్యాన డిప్లమా ప్రవేశాల కోసం అప్లికేషన్ సమర్పించని విద్యార్థులు సైతం వాక్ ఇన్ అడ్మిషన్స్ కు నేరుగా సిద్దిపేట జిల్లా ములుగు లోని ప్రధాన కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావచ్చు అని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలి..సీటు వచ్చిన వెంటనే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ అధికారులు కోరారు

మరిన్ని వివరాలకు..

అడ్మిషన్ కు సంబంధించి మరిన్ని వివరాల కోసం హెల్ప్ డెస్క్ నెంబర్లు: 9652456779 ను సంప్రదించాలని రిజిస్టర్ తెలిపారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, వెబ్సైట్ www.skltshu.ac.inలో సైతం సమాచారం పెట్టడం జరిగిందని కోరారు.

ప్రజాహితం కోసం పనిచేస్తా

నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పట్టాలెక్కిద్దాం

బండ్లగూడలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బండ్లగూడ,జులై 25(ప్రభాత ఉదయం) ప్రజాహితమే లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గ ంగా తీర్చిదిద్దడమే తన ఆశయమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వార్డు నెం.1,10,11,17,తిరుమల హిల్స్,ఇందిరమ్మ కాలనీ,శ్రీనివాస నగర్ కాలనీ వినాయక నగర్,ఓల్డ్ విలేజ్,దర్గాలలో రూ.4.49 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజవర్గంలో అభివృద్ధిని చేతల్లో చూపామని తెలిపారు. అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నా మన్నారు.పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని,ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా సేవకుడిలా పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.అభివృద్ధి పనుల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని తెలిపిన ఎమ్మెల్యే..రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీ,ప్రతి డివిజన్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.బండ్లగూడ జాకీర్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించామన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో ప్రజల భాగస్వాములు కావాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అన్ని రంగాలలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బండ్లగూడ జాగిర్ లో మిగిలి ఉన్న సమస్యలను,కనీస మౌలిక సదుపాయాలను తొందర్లోనే పూర్తిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.హౌనియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు.పెండింగ్లో ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, కార్పొరేటర్లు మహేందర్ గౌడ్,సాగర్ గౌడ్,బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ యాసీన్ అయుబీ,సురేష్ గౌడ్,పాపయ్య యాదవ్, టింకు, కో-ఆప్షన్ సభ్యులు మాలకి రత్నం,రాజన్ బీ,నాయకులు లక్ష్మమ్మ, నవీన్,డాక్టర్ నవాజ్ ముంతాజ్,సందీప్,అయున్ బాయ్,తాసిమా అయుబీ, తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పడి రోడ్డుపై వర్షపు నీరు నిలిచిన దృశ్యం

అస్తవ్యస్తంగా మధుబన్ కాలనీ వాంబే కాలనీ రోడ్డు

ఎవరికి పట్టదు..

రాజేంద్రనగర్, జులై 25(ప్రభాత ఉదయం)మైలార్ దేవులపల్లి డివిజన్ మధుబన్ కాలనీ సమీపంలోనే ఉన్న ఎర్రకుంట జీహెచ్ఎంసీలోని చివరి ప్రాంతం దీని పక్కనే జైల్ పల్లి మున్సిపాలిటీ ఉంటుంది.ఎర్రకుంట పక్క నుంచి వాంబే కాలనీ కార్గో రోడ్డుకు అనుసంధానగా ఉన్న ఈ రహదారి గుండా వందల సంఖ్యలో ప్రతి రోజు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.స్కూల్ బస్సులో పారిశ్రామిక వాడకు సంబంధించిన వాహనాలు తిరుగుతుంటాయి. లక్ష్మీగూడ,వాంబేకాలనీ,బృందావన్ కాలనీ, శ్రీరాంకాలనీ,మధుబన్ కాలనీ ప్రజలు వివధ అవసరాల కోసం ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తుంటారు. సుమారు కిలో మీటరు పొడవునా రహదారి ఎక్కడ పడితే అక్కడ గోతులు పడ్డాయి. సుమారు ఏడాది కాలంగడిచినా వీటిని బాగు చేయించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు ఏమాత్రం చొరవ తీసుకోవడంలేదు.దీంతో రహదారిపై ప్రయాణం కాస్తా నరకంగా మారుతోంది.

రహదారి దారుణ దుస్థితి..

ఆ దారి నడిచి వెళ్లే వారికి నరకంగా మారుతోంది.. వాహనం ఎక్కి ప్రయాణించే వారికి ప్రమాదంలో పడేస్తోంది..ఓ వైపు నీళ్లతో నిండిపోయిన గుంతలు.. మరోవైపు ప్రాణాలు తీసే విధంగా తేలిన బండరాళ్లతో అటుగా ప్రయాణించే వారిని నిత్యం భయపెడుతోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలో మైలార్ దేవులపల్లి డివిజన్ లోని ఎర్రకుంట,వాంబే కాలనీ రహదారి దారుణ దుస్థితి ఇది...ఎవరికి పట్టదు.

అక్రమ నల్ల కనెక్షన్లను తొలగించి అందరికి నీళ్లు సమృద్ధిగా ఇవ్వాలి

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, జూలై 25 (ప్రభాత ఉదయం) అల్విన్ కాలనీ డివిజన్ పి జె ఆర్ నగర్ కాలనీ లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కేశవరావు, బిజెపి నాయకుల తో కలిసి బస్తి పర్యటన చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో కలిసి అక్రమ మంచినీటి కనెక్షన్లు తొలగించాలని వాటర్ వర్క్స్ డీజీఎం నాగ ప్రియ ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, దత్తాత్రేయ కాలనీ తదితర కాలనీలలో కాసుల కి కక్కుర్తి పడి వాటర్ వర్క్స్ సిబ్బంది అదనపు అక్రమ మంచినీటి కనెక్షన్లను ఇవ్వడం వలన అందరికీ సరిపడా నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అట్టి అక్రమ కనెక్షన్లను తొలగించి సమృద్ధిగా నీళ్లను అందించాలని డీజీఎం ని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్ల మరమ్మత్తులను కూడా వెంటనే చేపట్టి ప్రజలకు డ్రైనేజీ సమస్య నుండి ఉపశమనం కల్పించాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు కేవలం పర్యటనల తప్ప పరిష్కారం చెయ్యలేరు అన్నారు. అభివృద్ధి సాకుతో పార్టీలు మారి పబ్బం గడుపుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు, శ్రీనివాస్, రఘు, శివాజీ, కవిత, అనిత, సురేష్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరితమైన బడ్జెట్

మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు అక్కేం రాఘవేందర్ యాదవ్

రాజేంద్రనగర్, జులై 25(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవులపల్లి డివిజన్ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు అక్కేం రాఘవేందర్ యాదవ్ ఫైర్ అయ్యారు.ఈ సందర్భంగా అక్కేం రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ...బడ్జెట్‌లో రైతు భరోసా,దళితబంధు,గొర్రెల పంపిణీ పథకం, మత్స్యకారులకు భరోసా,తదితర పథకాలకు కేటాయింపులే లేవన్నారు.రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మండిపడ్డారు.ఈ ప్రభుత్వం ఏ ఒక్క పాలసీని తయారు చేయలేదన్నారు. ప్రభుత్వానికి పాలసీ లేదని బడ్జెట్ చూసిన తర్వాత అర్థమైందని పేర్కొన్నారు.కల్యాల లక్ష్మి,తులం బంగారం ఇస్తారో ఇవ్వరో దానిపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు హామీలకు అతిగతీ లేదు.కాంగ్రెస్ పార్టీ సర్కార్ ప్రజలకు చేసింది ఏమీ లేదు.గురువారం ఆర్థిక ప్రసంగం,రాజకీయ ప్రసంగంలా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో నాటి సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చారు.అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు.కానీ,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పక్కన బెట్టి కాంట్రాక్టు,కమీషన్ వచ్చే వాటికి ప్రాధాన్యతనిస్తున్నాయని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్ అందరికీ కాదు కొందరికే

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం

చేవెళ్ళ ట్రాఫిక్ సిఐ వీరంగం

కోపాని కంట్రోల్ చేసుకోని సిఐ నివెంకటేశం

ఓ పొరుడిపై భూటుకాలుతో దాడి.. అదే మూరత్వంతో కానిస్టేబుల్స్

మొయినాబాద్ జులై 25 (ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని గవర్నమెంట్ కాలేజ్ దగ్గర లో శంకర్ పల్లి కి వెళ్లే రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు సోమవారం రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రింక్ అండ్ డ్రైవ్ లో చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ శ్రీను, హెూంగార్డ్ కేశవ్ లు ముగ్గురు కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించే క్రమంలో కార్లు వెళుతున్న ముగ్గురు వ్యక్తులను డ్రైవర్ కు చెక్ చేయగా 90% రావడంతో వారిని పూర్తి అడ్రస్ అడగగా మరి సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో పరిగెత్తడం జరిగింది. పోలీస్ వారిని దుర్భాషలతో తిట్టడం జరిగింది డ్రింక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వాళ్లను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తప్ప కొడుతూ తన్నుతూ, దుర్భాషలాడుతూ ప్రజలపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ఏంటని స్థానికులలో చర్చనీయంగా మారి వారి యొక్క వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది దీనిపై పై అధికారులు స్పందించి చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ శ్రీను, హెూమ్ గార్డ్ కేశవ్ ల పైన అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం మేము డ్రంక్ అండ్ డ్రైవ్ చేక్ చేసే సమయంలో కారులో వచ్చే డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఊదుమని అడగగా ఊదకుండా కారు దిగి వెళ్లిపోయాడు. పారిపోయే సమయంలో పట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసి లోకల్ పీస్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మహేష్ అనే వ్యక్తిని తీసుకొచ్చే సమయంలో బూతు మాటలు తిట్టడంతో వారిపై కేసు నమోదు చేసి ఒరిజినల్ ఆర్ సి ఇచ్చిన తర్వాత కారు అప్పజెప్పిన పోలీసులు

రంజాన్‌కు రూ.33 కోట్లు హిందూ దేవాలయాలపై వివక్ష

బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి

రాజేంద్రనగర్,జులై 25(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం హిందువులపై విపక్ష చూపించి ఏమాత్రం పట్టించుకోలేదని,ఈ బడ్జెట్‌లో హిందూ దేవాలయాలకు ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఆరోపించారు. అదే రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు కేటాయించిందని శీలం తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందన్నారు.సంక్షేమాన్ని నీరుగార్చేలా, అభివృద్ధిని అగమ్యగోచరంగా మార్చివేసేలా చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి రూ.3000 కోట్లు,రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు,హజ్ యాత్రికుల కోసం రూ.4 కోట్లకు పైగా నిధులు కేటాయించిందన్నారు. మతోన్మాద తబ్లిగీ జమాత్ సంస్థకు రూ. 2.4 కోట్లు కేటాయించిందని,ఈ కేటాయింపులతో కాంగ్రెస్ తన ప్రధాన ఓటు బ్యాంకుకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ సర్కార్లు దారిలోనే వెళ్తోందన్నారు.అనేక చోట్ల హిందూ దేవాలయాలకు సంబంధించి వందలాది ఎకరాల భూములను దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి వ్యాపార సంస్థలకు అత్యంత చౌకధరకు కట్టబెట్టడుతోందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ పండుగలపై వివక్ష చూపుతోందన్నారు. ఎన్నికల సమయంలో గ్యారెంటీల పేరుతో గారడీ చేసి..బడ్జెట్ లో అంకెల మాయ చేసి ప్రజలను మోసం చేశారని శీలం తిరుపతిరెడ్డి ధ్వజమెత్తారు.ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో గమనిస్తున్నారని,రాష్ట్రాన్ని దివాలా తీసే దిశగా తీసుకెళ్తున్నారని ఫైరయ్యారు. ఇది కేవలం ముస్లిం మైనార్టీల కోసమే ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంటూ శీలం తిరుపతిరెడ్డి ఎద్దేవాచేశారు.

జాతీయ బీజేపీ అధ్యక్షుడు నడ్డాను కలిసిన బొక్క బాల్‌రెడ్డి

రాజేంద్రనగర్,జులై 23 (ప్రభాత ఉదయం) రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారని బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి వివరించారు. గురువారం నడ్డాను జాతీయ బీజేపీ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి నడ్డాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ...ఎంపీ డీకే అరుణ భారతీయ జనతా పార్టీ తెలంగాణ బీజేపీ నాయకులకు,తెలంగాణ ప్రజలకు, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని,ఆమె నాయకత్వంలో బీజేపీని ఇంకా బలపడేలా కృషి చేయమని సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ముఖ్య నాయకులు నవీన్ రెడ్డి,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో రైతుల భవిష్యత్‌కు అడుగులు

వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో పెద్ద పీట

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

కొత్తకోట, జూలై 25(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతాంగానికి భవిష్యత్ కు అడుగులు వేసే విధంగా ఉందని కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి గురువారం కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే బడ్జెట్ గా ఉందన్నారు. 2024-25 ఆర్థిక వార్షిక బడ్జెట్ 2,91,159 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ శాఖకు 72,659 కోట్లు, ఉద్యానవనం రూ.737 కోట్లు, సాగునీటి రంగానికి 26. వేల కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,980 కోట్లు, నీటిపారుదల శాఖకు రూ22,301 కోట్లు కేటాయించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి రాష్ట్రంలో చివరి రైతు వరకు సంక్షేమ ఫలాలు అందలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపాదిత బడ్జెట్ లో సింహ భాగం వ్యవసాయ రంగానికి కేటాయించడం ఇది రైతుల తలరాతలు మార్చే ఒక చారిత్రాత్మకమైన ఈ వ్యవసాయ బడ్జెట్ తో ఇది రైతు ప్రభుత్వం ని రూపితమైందని బడ్జెట్ తో మరోసారి రుజువైందన్నారు. పైసా ఖర్చు లేకుండా రైతు పంట భద్రతకు పంటలు బీమా పథకం ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకుంటుందని ఈ బడ్జెట్ లో ప్రవేశ పెట్టడం సంతోషదాయకమన్నారు. ఆర్థిక భద్రత కరువై పని దొరకని రోజుల్లో రైతు కూలీలు పస్తులు ఉండకుండా వారందరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బడ్జెట్ లో భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12000 వేలందిస్తామని బడ్జెట్ లో పేర్కొనడం చాలా సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగు బాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల శాఖ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వానికి కిసాన్ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వీరమల్ల కేశవరావు నియామకం

వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వక కలిసిన వీరమల్ల కేశవరావు

కూకట్‌పల్లి, జూలై 25 (ప్రభాత ఉదయం) బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆయన నివాసంలో వీరమల్ల కేశవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు కేశవరావుని అభినందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతికి పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్ రావు, శంకర్ రెడ్డి, ఫణి కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీజేఎంసీలో కమిషనర్ శరత్‌చంద్ర తీరు అభ్యంతరకరం

కమిషనర్ ప్రవర్తనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

బండ్లగూడ,జులై 25 (ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కమిషనర్ శరత్‌చంద్ర తీరు పట్ల కార్పోరేషన్ మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంటెద్దు పోకడలతో కమిషనర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు.కమిషనర్ తీరును ఆమె జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించారు.ఈ మేరకు వినతిపత్రాన్ని అందించి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...అభివృద్ధికి విఘాతం కలిగించేలా ఉందని కమిషనర్ ప్రవర్తన ఉందని కార్పోరేషన్ మేయర్ అన్నారు.కమిషనర్ ప్రవర్తన కార్పోరేషన్ అభివృద్ధిని ప్రశ్నార్థకం చేసేలా ఉందని ఆవేదన చెందారు.కార్పోరేషన్ కమిషనర్ ఒంటెద్దు పోకడలతో కార్పోరేషన్ లో అభివృద్ధి మూలన పడుతుందన్నారు.గురువారం అభివృద్ధి పనుల్లో భాగంగా అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరామన్నారు.ప్రధానంగా వీధిదీపాలు,ఇంతర పనులపై చర్చించేందుకు ఎజెండాను సైతం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. కానీ బుధవారం సాయంత్రం వరకు ఏ కార్పోరేటర్‌కు ఎజెండాను పంపలేదని,సమాచారం కూడ ఇవ్వలేదన్నారు.దీంతో కమిషనర్‌ను ఈ విషయంపై అడుగగా మరిచిపోయానని పొంతన లేని సమాధానం ఇచ్చారన్నారు.కౌన్సిల్ సమావేశం అనంతరం ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేద్దామని తెలిపితే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు వివరించారు.సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ బదులిచ్చారన్నారు. అయితే పనుల ప్రారంభోత్సవాలను సైతం వాయిదా వేయాలని కోరగా అలాగే చెద్దామని కమిషనర్ ముందు తల ఆడించి చివరకు మేయర్,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు లేకుండానే కమిషనర్ ఎమ్మెల్యేతో ఉండి కార్పోరేషన్ నిధుల నుంచి ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని ఆరోపించారు.గత రెండు సంవత్సరాల నుంచి కార్పోరేషన్లో వీధిదీపాలు లేక పలు కాలనీలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ విషయంపై జరగాల్సిన సమావేశాన్ని కమిషనర్ తన సొంత నిర్ణయంతో వాయిదా వేశారన్నారు.ఈ విషయాన్ని కనీసం ఏ ఒక్క కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు.కార్పోరేషన్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు అయిన మేయర్,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లను పక్కన పెట్టి కమిషనర్ పనుల విషయంలో ఒంటెద్దు పోకడలు పోవడం ఏంటని ప్రశ్నించారు.గురువారం జరగాల్సిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఎజెండా పత్రాన్ని ఏఈని అడిగితే తాను ఇతర పనుల్లో ఉన్నానంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు.అయితే తానే స్వయంగా ఏఈ దగ్గరకు వెళితే పొంతన లేని సమాధానం ఇస్తున్నాడని మండిపడ్డారు.ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు మేయర్ తెలిపారు.ఫిర్యాదు చేసినవారిలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి,కార్పొరేటర్లు ప్రశాంత్ నాయక్,రవీందర్ రెడ్డి,సంతోషి రాజిరెడ్డి,ఆసియా కాజా,లంకాల నిఖిల సంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి

బీసీ డిక్లరేషన్ ప్రకటించాలి

గద్వాల, జూలై25(ప్రభాత ఉదయం) బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ డీకే అరుణమ్మ సూచన మేరకు బిజెపీ ఓబిసి మోర్చా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం గద్వాల డిప్యూటీ తహసీల్దారు శివ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కింది విషయాలపై హామీ ఇచ్చారు..

1. రిజర్వేషన్లు : ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.

2. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు.

3. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు

4. కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిదుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

4. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.

5. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు.

6. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు..

7. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది.

8. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు..

9. పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీకు నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ

వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

దృష్టికి తీసుకురావడం అయినది.

ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు! ఓబిసి రాష్ట్ర కార కార్యావర్గ సభ్యులు %ఖ%. అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు దేవదాసునాయుడు, బి.జె.పి. సినియర్ నాయకులు సంజివ భరద్వాజ్, మిర్జాపుర వేంకటెష్ గద్వాల్ పట్టణ అధ్యక్షులు డబ్లెటి నరసింహ, కార్యదర్శి,సోమశేఖర్, సంగల పవన్ తిమ్మన్న, రిషిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలోని పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్

కూకట్‌పల్లి, జూలై 25 (ప్రభాత ఉదయం) ఆషాడ మాస బోనాలను ఉత్సవాలు సందర్భం గా గురువారం కూకట్ పల్లి లోని పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ఒక్కటైన బోనాల పండుగను రాష్ట్రంలో వర్షాలు కురిసి తెలంగాణ అంత పాడి పంటలతో కళకళలాడాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరమని తెలిపారు. అమ్మవార్ల ఆశీర్వాదం కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని అన్నారు.

మక్తల్‌లో ఎసిబి దాడులు

సర్వేయర్ బాలరాజ్ పట్టివేత

మక్తల్ , జులై 25(ప్రభాత ఉదయం) మక్తల్ పట్టణానికి చెందిన గాసం వెంకటేష్ మంతన్ గోడు గ్రామంలో ఉన్న సర్వే %అశీ% 107 .121,లో. 17 ఎకరాల భూమిలో నలుగురు బాగాల భూములను రిజిస్ట్రేషన్ చేసుకోని నాల్గు బాగాలకు సంబంధించిన సరిహద్దులు నిర్ణయించేందుకుగాను ఏప్రిల్ 22న మీ సేవలో డబ్బులు చెల్లించి సర్వే చేయమని సర్వే బాలరాజుకు అప్లికేషన్ చేయగా జూన్ 26న పోలం దగ్గర కు వెళ్లి హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేయగా హద్దులు నిర్ణయించేందుకుగాను మ్యాప్ తీసుకవస్తా అని చెప్పడం జరిగింది. ఇప్పటిఎంతకి రాకపోవడంతో ఈనెల 6న తహసిల్దార్ కార్యాల యానికి వచ్చి సర్వే చేయమని కోరగా 12,000 డిమాండ్ అందులో మూడు వేల రూపాయలు ఇచ్చినా రాకపోవడంతో ఆలస్యం ఎందుకని వవిచారించగా మిగత తొమ్మిది వేలు ఇచ్చేంతవరకు రానని చెప్పడంతో ఈ విషయాన్ని యాంటీ కరప్షన్ వారికి తెలియపర్చడంతో వారి సూచనల మేరకు గురువారం సాయంత్రం మిగతా తొమ్మిది వేల రూపాయలు కార్యలయంలో ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగింది.ఈ దాడులలో శ్రావణ కృష్ణ గౌడ్ డిఎస్పీ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని .లింగయ్య ఇన్స్పెక్టర్ 6 గురు సిబ్బంది పాల్గొన్నారు. మక్తల్ ఇప్పటివరకు మూడు సార్లు ఏసీబీ దాడులు జరగాయి.

ఎగవేతల బడ్జెట్ : బీఆర్ఎస్ యువనాయకులు గాడిల నవీన్

కొత్త కోట,జూలై25(ప్రభాత ఉదయం) ఏ ఒక్క కొత్త పథకం కూడా ప్రవేశ పెట్టలేదు. మహిళల అభివృద్ధికి ప్రణాళిక లేదు. పాలసీ ఫార్ములేషన్ జరుగలేదని బీఆర్ఎస్ యువనాయకులు గాడిల నవీన్ ఆరోపించారు. ఇండస్ట్రియల్ పాలసీ లేదు ఇది మొత్తం రైతు శత్రువు బడ్జెట్. రైతు భరోసా ఊసే లేదు. దళితులకు దగా..గిరిజనులకు మోసం అంబేద్కర్ అభయహస్తం ఊసులేదు.. శూన్య హస్తం. బడుగు..బలహీన వర్గాలకు భరోసాలేదు..వృత్తి కులాలపై కత్తికట్టారు. మైనార్టీలకు ఇచ్చిన మాటలన్నీ..నీటి మూటలైనయ్.నిరుద్యోగుల ఆశలపై నీళ్లు..4 వేల భృతి జాడా పత్తా లేదు.విద్యార్థులపై కూడా వివక్షే..5 లక్షల భరోసా కార్డు ముచ్చట లేదన్నారు.జాబ్ క్యాలెండర్ పత్తలేదన్నారు. 6 గ్యారెంటీలను గాలికి వదిలేసినారు. ఇది మొత్తం కోతల బడ్జెట్ అభివృద్ధి బడ్జెట్ కాదు అని అన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై కక్ష చూపించారు-ధరూర్ రవి

అభిష్టానం పిలునిస్తే బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తాం...

టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ - ధరూర్ రవి

గద్వాల, జూలై25(ప్రభాత ఉదయం) కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి నిరసన వ్యక్తం చేశారు..."తెలంగాణ పట్ల మోది ప్రభుత్వం పూర్తిగా వివక్షను ప్రదర్శించారు. కక్ష పూరితంగా వ్యవహరించారని, బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు.ఈ రకంగా కక్ష పూరితంగా వ్యవహరించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదని" ఆందోళన వ్యక్తం చేశారు... కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మంత్రివర్గ సహచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం విలేకరుల సమావేశంలో ధరూర్ రవి స్పందిస్తూ తెలంగాణ పట్ల ప్రదర్శించిన వివక్షపై అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంతో చర్చ చేపట్టి ప్రభుత్వ నిరసనను కేంద్రానికి తెలియజేస్తామని చెప్పారు..."వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం భావిస్తున్నట్టు తాజా వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మూడుసార్లు ప్రధానమంత్రి ని కలిసి కోరారు.. వివక్ష లేని, వివాదాలు లేని, కేంద్రం, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కలిగి అభివృద్ధికి సహకరించాలని కోరితే.. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారు" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర రాష్ట్రాల కేటాయింపులపై తమకెలాంటి అభ్యంతరాలు లేవని, విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలంగాణ అంశాలపై ఎందుకు వివక్ష చూపించారు? ఎందుకు నిధులు కేటాయించలేదు? దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోంది. ఆ వివక్షపై దక్షిణాది రాష్ట్రాలతో కలిసి పోరాటం చేస్తాం. కలిసొచ్చే ప్రభుత్వాలతో మా వైఖరిని కేంద్రానికి స్పష్టంగా చెబుతాం" అని అన్నారు.తెలంగాణకు ప్రధానంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు, ఐఐఎం ఏర్పాటు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు నిధులు, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టు, వరంగల్ ఎయిర్‌పోర్ట్, మరుగున పడిన ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ, రైతులకు ప్రత్యేక కార్యాచరణ, వైద్య ఆరోగ్యం, విద్య, ఉపాధి కల్పనలో తెలంగాణకు ఏవీ ఇవ్వలేదన్నారు..రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని "ఈ వైఖరి ఏమాత్రం సమంజసం కాదు. సహేతుకం కాదు.మా నిరసనను కేంద్రానికి తెలియజేస్తాం" అని గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి ప్రకటనలో పేర్కొన్నారు.

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

అమ్మ వారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి...టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జూలై 25 (ప్రభాత ఉదయం) ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని పలు అమ్మ వార్ల ఆలయాలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ఒక్కటైన బోనాల పండుగను రాష్ట్రంలో వర్షాలు కురిసి, తెలంగాణ అంత పాడి పంటలతో కళకళలాడాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. అమ్మవార్ల కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం అందించిన దొడ్ల వెంకటేశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, జూలై 25 (ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అపూర్వ చౌహాన్ ని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు సమస్యల గురించి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద షాపూర్ జిపిఆర్ వెంచర్‌లో పార్కు స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

మాజీ ఎంపీపీ. మాజీ సర్పంచ్ అండతోనే కబ్జా చేస్తున్నారు: మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ఆరోపణ.

అది పార్క్ స్థలం కాదు 20 సంవత్సరాల క్రితమే ఇతరులపై రిజిస్ట్రేషన్ అయింది.

ఇవి కేవలం రాజకీయ ఆరోపణలు మాత్రమే : మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య. మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ ముదిరాజ్.

శంషాబాద్, జూలై 25(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న జిపిఆర్ వెంచర్ లో పార్కు కోసం వదిలిపెట్టిన దాదాపు ఆర ఎకరం భూమిని కొందరు అక్రమార్కులు దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జాకు పాల్పడుతున్నారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ ఆరోపించారు. దాదాపు 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వెంచర్లో 2420 చదరపు గజాల స్థలాన్ని పార్కు స్థలం కోసం కేటాయించారని వారు తెలిపారు . గ్రామ అవసరాల కోసం వినియోగించాల్సిన ఈ స్థలాన్ని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య. ఆయన కుమారుడు మాజీ సర్పంచ్ చంద్రశేఖర్. మరి కొందరు కొమ్ముకై దొడ్డి దారిన ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా కోర్టులో వివాదం కొనసాగుతుండగా ఈ ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేయకూడదని తాము సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేయడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఇది పార్కు స్థలం అంటూ అక్కడ బోర్డులను కూడా ఏర్పాటు చేయించామని తెలిపారు. నిషేధిత జాబితాలో ఉన్న ప్లాటును ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ ను రద్దు చేయించేందుకు న్యాయపరమైన పోరాటం చేస్తానని కోర్టుకు వెళ్లి గ్రామానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని సత్యనారాయణ గౌడ్ సయ్యద్ గౌస్ తెలిపారు. కబ్జా కాదు. రాజకీయ ఆరోపణలు మాత్రమే. చెక్కల ఎల్లయ్య. చంద్రశేఖర్. పెద్ద షాపూర్ గ్రామంలో పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ఆరోపించడాన్ని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. గ్రామం మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. జిపిఆర్ వెంచర్ ఏర్పాటు చేసి దాదాపు 25 సంవత్సరాలు అవుతుందని. 2004లోనే ఆ స్థలం ఇతర వ్యక్తుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ అయిందని వారు వివరించారు. ప్రైవేట్ వ్యక్తులపై రిజిస్ట్రేషన్ ఉండడంతో గ్రామానికి చెందిన పది కుల సంఘాల వారు కొంత కొంత డబ్బులు పోగు చేసుకుని ఆ భూమిని ఖరీదు చేయడానికి సంబంధిత వ్యక్తితో అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు. అప్పట్లో దీనిపై మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మొదట్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి ఇప్పుడు ఇతరులకు విక్రయించుకున్నాడని తెలిపారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని వారు వివరించారు. పార్కు స్థలం అయితే ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో ఎందుకు గ్రామపంచాయతీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించలేదని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం తమపై బురద చల్లడం సమంజసం కాదని హెచ్చరించారు.

బడ్జెట్‌లో రంగారెడ్డి జిల్లాకు తీరని అన్యాయం

సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు

దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

శంషాబాద్. జులై 25(ప్రభాత ఉదయం) ప్రభాత్ ఉదయం. తెలంగాణ ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రంగారెడ్డి జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ లొ రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారని రాష్ట్ర ఆదాయంలో రంగారెడ్డి జిల్లా వెన్నెముక లాంటిదని.జిల్లా నుంచి అత్యధిక ఆదాయం లభిస్తుండగా జిల్లాకు బడ్జెట్ కేటాయించడంలో అన్యాయం చేశారని బొక్క నరసింహ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొహ దహనం కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్. జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ వై. శ్రీధర్. యువ మోర్చా అధ్యక్షులు యదీష్ వడ్డె చంద్రయ్య. నరసింహ రెడ్డి దేశీ నాయక్. జజ్జీవన్ రెడ్డి. ఉమా కమలమ్మ. కుమారి.గాజుల రాహుల్. జితేందర్. భాస్కర్ రెడ్డి. మైపాల్ రెడ్డి. బండి శీను. రమేష్. రాకేష్. సిద్దు. వంశీ. జనార్దన్ సల్ల శీను గోపి శ్రీకాంత్ రెడ్డి. అనిల్ చారి. వెంకటేష్. జగన్. యాదగిరి. నాని. భరత్ సాయి. చింటూ. తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో స్పష్టత లేదు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,91,191 కోట్ల బడ్జెట్లో నిధుల కేటాయింపుకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలు రూపొందించకపోవడం వల్ల బడ్జెట్ అస్పష్టంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్ష లకు అనుగునంగా బడ్జెట్ రూపకల్పన జరగలేదని, ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు పథకాల అమలకు సంబంధించిన కేటాయింపులు నిర్దిష్టంగా విధి విధానాలను రూపొందించలేదని విమర్శించారు. విద్యా వైద్యానికి సరిపడా నిధులు కేటాయింపు జరగలేదని,యువత ఉపాధి కి సంబంధించి జిల్లాలో విజయవర్ధిని ఆయిల్ మిల్లు పునః ప్రారంభం, చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తారని యువత ఆశించారని కానీ ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన నెట్టెంపాడు, నెట్టెంపాడు కింద ఉన్న రిజర్వాయర్లకు సంబంధించి సామర్థ్యం పెంపు గురించి స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు పంపించిన వాటికి స్పందించి నిర్దిష్టంగా కేటాయింపులు జరగలేదని అన్నారు. ఆర్డీఎస్ ఆధునికీకరణ గురించి నిధులు కేటాయించలేదని అన్నారు. తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకం కింద ఉన్న మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు సంబంధించి నిధుల కేటాయింపుపై స్పష్టత లేదని అన్నారు. గత ప్రభుత్వా హాయంలో రహదారులను తీవ్ర నిర్లక్ష్యం చేశారని రహదారులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడంలేదని ప్రస్తుత ప్రభుత్వమైన రహదారులకు సంబంధించి నిధుల కేటాయింపు జరుగుతుందని ఆశించామని అన్నారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎంపిక జరిగిన కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎప్పుడు లబ్ధిదారులకు అందజేస్తారో స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ప్రాదిపాదించిన ఈ బడ్జెట్ అస్పష్టంగా అసమగ్రంగా ఉందని విమర్శించారు. కాబట్టి ప్రభుత్వము విద్యా వైద్యం ఉపాధి కల్పన ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాల అమలు నిధుల కేటాయింపులకు సంబంధించి సమగ్రంగా పేర్కొనాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

జోరుగా వరి నాట్లు

కేటిదొడ్డి, జూలై 25(ప్రభాత ఉదయం)జిల్లాలో ఎడతెరిపి లేకుండా వారం రోజుల పాటు మ వర్షాలు కురియడంతో జిల్లాలో వరినాట్లు జోరందుకున్నాయి. కొన్ని రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు తెరిపివ్వడంతో జిల్లా వ్యాప్తంగా వరి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎండకాలంలో అధిక ఎండలకు బోర్లు,కుంటలు, చెరువులు ఎండిపోగా. ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లలో గ్రౌండ్ వాటర్ పెరగడంతో బోర్ల కింద వరి నాట్లు వేసేందుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. దీనికి తోడు జూరాల ప్రాజెక్టుకు భారీ వరద రావడంతో జూరాల అయకట్టు ద్వారా సాగుకు నీరు వదిలారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గూడెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ లకు నీటిని విడుదల చేసి, కాలువల ద్వారా సాగు నీటిని వదులుతున్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కోతుల గిద్ద, మైలగడ్డ, కొండాపురం, వెంకటాపురణమ తదితర గ్రామాలకు సాగునీరును వదిలారు. దీంతో బోర్లు, కాలువల పై అదారపడిన రైతాంగం వరి నాట్లకు సిద్ధం చేసుకుంటున్నారు. మరి కొందరు దుక్కులు దున్నుతూ నాటుకు సిద్ధం చేస్తున్నారు. ఎక్కడ చూసినా రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు. అలాగే పత్తి, మొక్కజొన్న, కూరగాయ తదితర మెట్ట పంటలు సాగు చేస్తున్న రైతులు అంతర కృషిపనులు చేస్తున్నారు. కొన్ని రోజుల పాటు వర్షాలతో పం టల్లో కలుపు మొక్కలు పెరగడంతో వాటిని తొలగిస్తున్నారు. అలాగే డీఏపీ, యూరియా వంటి పైపాటు ఎరువులు వేస్తున్నారు. వానలకు కొన్ని పంటలపై చీడపీడలు పెరడంతో గరువు సమయంలోనే రసాయన మందులు పిచికారి చేస్తున్నారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(ప్రభాత ఉదయం)నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని కేటిదొడ్డి ఏఓ మహాలక్ష్మీ సూచించారు. గురువారం కేటిదొడ్డి మండలంలో కేటిదొడ్డి, మైలగడ్డ,పాతాపాలెం, ఇర్కిచేడు, చింతలకుంట, కుచినెర్ల రైతు వేదికల్లో ఏఈవోలు రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఏఓ మహాలక్ష్మీ మాట్లాడుతూ ఇంతకు ముందు సంవత్సరంలో రైతుబీమాకు దరఖాస్తు చేసుకొనివారు జూన్ 28 2024 వరకు డిజిటల్ సంతకంతో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రైతుబీమా దరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్‌పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జీరాక్స్ జతపరిచి వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు.

మురుగు పారదు... కంపు తప్పదు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(ప్రభాత ఉదయం)జిల్లా వ్యాప్తంగా మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చాలా గ్రామాలలో ఇంటి అవసరాలు వినియోగించిన నీరు బయటకు వెళ్లేమార్గం లేకుండా పోయింది. దీంతో పల్లపు ప్రాంతంలో నీరంతా నిలిచి మురుగు కూపాలుగా మారుతున్నాయి. దుర్వాసనకు తోడు దోమల బెడద